తెలుగు తల్లికి మల్లెపూదండ

# శంకరంబాడి సుందరాచారి

## జీవితము - కృషి

డా. ఆర్. అనంతపద్మనాభరావు

ఎమెస్కో

# విషయసూచిక


1. శంకరంబాడి పూర్వీకులు ........................................ 7
2. శంకరంబాడి వ్యక్తిగత జీవితం ................................ 11
3. శాపోపహతుడు ................................................... 17
4. రచనావ్యాసంగం ................................................ 20
5. మా తెలుగు తల్లికి ............................................. 25
6. నాటకాలపై ప్రీతి................................................. 28
7. భారతిలో రచనలు ................................................ 33
8. గీతాంజలి ........................................................ 37
9. సుందరభారతము ................................................ 50
10. సుందర రామాయణము .......................................... 65
11. నా స్వామి ....................................................... 73
12. అగ్నిపరీక్ష ....................................................... 88
13. అపవాదు .......................................................... 95
14. బుద్ధగీత ......................................................... 100
15. సుందర సుధాబిందువులు........................................ 110
16. సుందర గీతాలు.................................................. 111
17. కవుల ప్రశంసలు ............................................... 122
18. దేశ రాజధానిలో ............................................... 125
19. శంకరంబాడి మండలి........................................... 130
20. శంకరంబాడి మిత్రులు ........................................ 135

# 1

# శంకరంబాడి పూర్వికులు

శ్రోత్రియ కుటుంబానికి చెందిన శంకరంబాడి కృష్ణమాచారి తిరుపతి ఉన్నత పాఠశాలలో అధ్యాపకులు. ప్రముఖ తత్త్వవేత్త, రాజనీతిజ్ఞుడు అయిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఈయన వద్ద చదువుకొన్నారు. అలాంటి శిష్యులను తీర్చిదిద్దిన ఘనుడాయన. కృష్ణమాచారి కుమారుడు రాజగోపాలాచారి. ఆయన షోలింగర్, తిరుత్తణి, తిరుపతి, మదనపల్లెల్లో పనిచేసి చివరకు కోర్టులో డిప్యూటీ నాజర్‌గా రిటైరయ్యారు. వారికి కమలమ్మతో వివాహమైంది. ఆమె మరణానంతరం గోదాలక్ష్మిని వివాహమాడారు. ఆమె గతించింది. అప్పుడు వేదమ్మాళ్‌ను వివాహం చేసుకొన్నారు.

తొలిభార్య కమలమ్మకు రాజగోపాలాచారికి ప్రథమ సంతానంగా సుందరాచారి తిరుపతిలో జన్మించాడు. 1914 సంవత్సరం ప్రపంచరాజకీయ వాతావరణం అతలాకుతలంగా వుంది. మొదటి ప్రపంచయుద్ధ వాతావరణం భారతదేశంపైనకూడా ప్రభావం చూపింది. ఆ తరుణంలో సుందరాచారి జన్మించాడు. సుందరాచారి రెండోఏట వారి తాతగారు కృష్ణమాచారి పరమపదించారు. ఉద్యోగాలలో బదిలీల మూలకంగా ఊళ్లు తిరుగుతున్న రాజగోపాలాచారి చిన్నవాడైన సుందరాచారిని మేనమామయింట్లో వుంచి చదివించారు. మేనమామ సనాతన సంప్రదాయానికి కట్టుబడ్డవాడు. అయినా